క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం



విజేతలకు బహుమతులు అందిస్తున్న డీఎస్ఏ అధ్యక్షుడు ఎస్వీటి

దేవరకొండ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్వీటి అన్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ఫొటో, వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన విజేతగా నిలిచిన మేదరి భాస్కర్ టీం, రన్నర్స్‌గా నిలిచిన నరేష్,సందీప్ టీంలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఫొటో, వీడియో గ్రాఫర్లు పని ఒత్తిడిని నుండి కొంతైనా ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సందీప్, సలీం, నరేష్, బాలరాజు, శివ, భాస్కర్, సంజీవ, జయ రాములు, ఇక్బాల్, రాము, తదితరులున్నారు.

వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



దేవరకొండ : పద్మనాయక వెలమ సంక్షేమ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా మాధవరం శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఉజ్జిని కిషన్‌రావు, మధుసూదన్ రావులు తెలిపారు. ఆదివారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి వద్ద గల దొంతినేని సంపతమ్మ కల్యాణ మండపంలో ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా నాగవరం మహేశ్‌కుమార్, ఉపాధ్యక్షునిగా దొంతినేని జానకిరామారావు, దొంతినేని భగవంతరావు, ఉజ్జిని నరేందర్‌రావులతో పాటు మరికొంత మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం



సమావేశంలో పాల్గొన్న ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయమని ఆటో మోటార్ ట్రేడ్ యూనిన్ జిల్లా అధ్యక్షుడు మోహమ్మద్ నాజర్ అలీమీర్జా అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రస్ కోడ్ పాటించాలని, ఆటోలకు సంబంధించిన పత్రాల దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పిటల్ యూనియన్ కమిటీ సభ్యులు సోహెల్, బిక్షం, సైదులు, ఫకీరా, హలీం, శ్రీను, గోవింద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవాలయ వార్షికోత్సవ పూజలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలోని సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, హోమం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పున్‌రెడ్డి రంగారెడ్డి, ఊరే నరేష్, ఆలయ పూజారులు పాల సదాశివశర్మ, ఘంటసాల శివప్రసాద్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న మహిళలు

నల్లగొండ టౌన్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణ కోసం ఈ నెల 10 హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌ను తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. కార్యక్రమంలో వడ్డె ధనమ్మ, ఇందిర, వరికుప్పల తిరుపతమ్మ, నిరంజన్, పద్మ, పర్వతం బొందయ్య, వడ్డె రాంరెడ్డి, కంకనాల విజయ, సంధ్య, పార్వతమ్మ, మల్లయ్య, గోల్కొండ కళమ్మ పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం

- 38 నర్సరీల్లో 2లక్షల మొక్కలు పెంపకం
- మొక్కల పెంపకాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు

డిండి : హరితహార కార్యక్రమాన్ని గతంలో మాదిరిగా కాకుండా ఈ ఏడాది ఎలాగైనా విజయవంతంగా చేపట్టి ప్రతి గ్రామంలో పచ్చదనం పరచుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రతి గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో ఉన్నతాధికారులు ఆదేశానుసారం మండలానికిచ్చిన మొక్కల పెంపకం లక్ష్యంతోపాటు ఆయా నర్సరీల్లో పెంచిన మొక్కలను నాటడానికి ముమ్మర ఏర్పాట్లలో అధికారులు బిజీబిజీలో ఉన్నారు. ఈజీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో 5500 మొక్కల చొప్పున 38 నర్సరీల్లో 209000 మొక్కలు పెంచుతున్నారు. ఈజీఎస్ నియమించిన వన సంరక్షకుల ద్వారా నర్సరీలను నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తూ ఎప్పటికప్పడు సంబందితాధికారులు మొక్కల ఎదుగుదలను పర్యవేక్షిస్తున్నారు. నర్సరీల్లో బహున్య, కానుగ, గుల్‌మోహర్, మునగ, సీమతంగేడు, ఖర్జూర, దానిమ్మ, మందారం వంటి మొక్కలను పెంచుతున్నట్లు వారు పేర్కొన్నారు. గతంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోయిన ప్రదేశాలు, నూతనంగా ఈ ఏడాది మొక్కలు నాటే ప్రదేశాలను ఇప్పటి వరకే గుర్తించామని అధికారులు పేర్కొంటున్నారు.



శేషాయికుంట నర్సరీలో పెంచుతున్న మొక్కలు



చెర్కుపల్లి నర్సరీలో మొక్కలకు నీరు పడుతున్న వన సంరక్షకురాలు

పచ్చదనం పరుచుకునేలా..

హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలో పెంచిన ప్రతి మొక్కను నాటడంతోపాటు వాటి సంరక్షణకు మండల ఈజీఎస్ అధికారులు పక్కా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇందుకు గాను మొక్కలు నాటక ముందే ప్రతి గ్రామంలో హరితహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈజీఎస్ సిబ్బంది సిద్ధమయ్యారు. మొక్కలను నాటిన నుంచి ఎదిగేంత వరకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రజల సహకారంతో సంబంధితాధికారికి తెలియజేసేలా అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ ఏడాది మండలంలోని నర్సరీలలో పెంచుతున్న దాదాపు 2లక్షల మొక్కల్లో నాటి, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి పచ్చదనం పరుచుకునేలా చేసి డిండి మండలాన్ని హరితవనంగా మార్చడానికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నామని సంబంధిత అధికారులు తెలియజేస్తున్నారు.

నాటిన ప్రతి మొక్క బతికేలా చూడాలి



ప్రభుత్వాదేశాల మేరకు హరితహార కార్యక్రమంపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలి. నాటిన ప్రతి మొక్కనూ బతికించేలా చర్యలు చేపట్టి ప్రజాధనం వృథాకాకుండా చర్యలు చేపట్టాలి.

– శశిధర్‌రెడ్డి, చెర్కుపల్లి నివాసి

ప్రజలు సహకరించాలి



హరితహార కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంతోపాటు సంరక్షణ విషయంలో సంబంధిత అధికారులతో పాటు ప్రజలు కూడా సహకరించాలి.ఈ ఏడాది నాటిన ప్రతిమొక్క ఎదిగేంత వరకు సంరక్షించాలని ముందస్తుగానే ప్రణాళికలు తయారు చేస్తున్నాం.

– జయరాజు, ఏపీఓ, డిండి

బ్రహ్మోత్సవాలకు శ్రీకృష్ణ దేవాలయం ముస్తాబు



ముస్తాబవుతున్న శ్రీకృష్ణ దేవాలయం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సీతారాంపురం (గీతా మందిర్) శ్రీ రుక్మిణి సత్యభావ సమేతాశ్రీకృష్ణ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అవుతుంది. ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మోత్సవ నిర్వాహణ కమిటీ పేర్కొంది. ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టాలరు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా ఉండటంతో పాటు ఐదు రోజుల పాటు జరిగి ఈ బ్రహ్మోంత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 12వ తేదిన ఉదయం 9గంటలకు ఉత్సవారంభం, సాయంత్రం 6గంటలకు సభా ప్రార్ధన, శ్రీవిష్వక్సేన ఆరాధాన, పుణ్యావాహాచనం, ఋత్విగర్వణ, రక్షాబంధం, ప్రతిష్ఠ వేదనతో పాటు భక్తుల కోసం ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈనెల 15న ఉదయం 11గంటలకు స్వామివారి కల్యాణం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణతో పాటు స్వామివారికి ప్రత్యేక తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు అకళంకం రామానుజాచార్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ జనరల్ మహిళకు కేటాయించినందునా బీసీ మహిళకు ఆ పదివి ఇవ్వాలని ఆదివారం స్థానిక బీసీ భవనంలో జరిగిన సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీ మహిళలకు ప్రాధాన్యతను కల్పించాలని, బీసీ కుల గణనను తక్షణమే చేపట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా వెంటనే కుల గణనను చేపట్టిన తరువాత జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కేటా యించాలన్నారు. కుల గణనను చేపట్టకపోవడంతో నాటి నుంచి నేటి వరకు బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్నభిమోజు నాగార్జునచారి, పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, సరికొండ రామకృష్ణంరాజులు, బీసీ సంఘాల నాయకులు శిరసనగండ్ల ఈశ్వరాచారి, సర్నాల వెంకన్న యాదవ్, జయరాజు, నర్సింహ్మా, కోల సైదులు, గంగపుత్ర సైదులు, నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నల్లగంతుల నాగభూషణం, గుడిపాటి కోటయ్య, మురళిధర్, యోగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, నాగేందర్, పట్టాభి, సుబ్బారావు, హరికిషన్, భీమార్జున్ తదితరులున్నారు.

రామోజీరావు జీవితం ఆదర్శనీయం

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా : రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

హాలియా : తెలుగు జాతి ఖ్యాతిని భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేసిన రామోజీరావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మలిదశ ఉద్యమ కారుడు, కౌన్సిలర్ వర్రా వెంకట్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, టీడీపీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సైదులురావు గౌతమ్, నాయకులు యడవెల్లి రాంబాబు, సురభి రాంబాబు, పాత్రికేయులు వద్దిరెడ్డి చంద్రశేఖర్, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, సముద్రాల దామోదర్, వెంకట్‌రెడ్డి, అరుణ్‌కుమార్, విద్యాసాగర్, రాఘవాచార్యులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో సత్తాచాటిన కేఎల్ఎన్ విద్యార్థి



శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ : జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థి ఆర్.శ్రవణ్‌కుమార్ జాతీయస్థాయిలో 1717వ ర్యాంకు సాధించి సత్తా చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ ఆదివారం తెలి పారు. జిల్లాలోనే ఐఐటీలో కేఎల్ఎన్ కళాశాల మేటి అని అన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తమ విద్యార్థులు ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులతోపాటు ఎంసెట్, నీట్‌లతోపాటు ఐఐటీ అడ్వాన్స్‌లో ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. శ్రవణ్‌కుమార్‌ను కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హన్మంతరెడ్డిలు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులు

నాగార్జునసాగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారని శ్రీవేమూరి అభిరామేశ్వరరావు, ఆదర్శ పాఠశాల హెచ్ఎం తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా నాల్గవరాజు ఆదివారం నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నినాదాలు చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత పుస్తకాలు, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నభోజనం, రోజుమార్చి రోజు గుడ్డు పెడుతారని తెలిపారు. పాఠశాలలో విశాలమైన గదులు, క్రీడామైదానం ప్రతి సబ్జెక్టుకు నిష్టాతులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ బాబు, రవీందర్‌కుమార్, శంకరయ్య, లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో చోటు కల్పించాలి



మాట్లాడుతున్న నాయకులు

దేవరకొండ : లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని గిరిజన సంఘాల జేఏసీ నాయకులు అశోక్ రాథోడ్, గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు కేతావత్ బాబురాం నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ లంబాడ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లంబాడ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని, మంత్రివర్గ విస్తరణలో గిరిజన నాయకులకు స్థానం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో కొర్ర లక్పతి, గణేశ్ నాయక్, నాగరాజు, రమేష్, నందులాల్, సూర్య, బాలోజీ, రాజు, కిషన్, తదితరులున్నారు.

మిర్యాలగూడ విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్‌లో 211 ర్యాంక్



విద్యార్థి శివను అభినందిస్తున్న అధ్యాపకులు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన కుంచం శివ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 211 ర్యాంక్ సాధించాడు. ఆదివారం నారాయణ కళాశాల రావిరాల కోర్ డీన్ కె. వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ కళాశాల ఏజీఎం దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డిలు శివను అభినందించారు. శివ తండ్రి నాలుగేళ్ల క్రితం ఒక ప్రమాదంలో మృతి చెందగా తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. శివ చెల్లికూడా చదువులో రాణిస్తూ ఉంది. ఇద్దరు టాపర్లు కాగా వీరి పరిస్థితి గమనించిన మిర్యాలగూడ ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ అమరేందర్‌రెడ్డి వీరిని హాస్టల్లో ఉంచి ఉచితంగా చదువు చెప్పారు. వారిని గమనించిన కోర్ డీన్ వెంకట్‌రెడ్డి శివకు ఎలాగైనా ఐఐటీలో సీటు తెప్పించాలని తలంపుతో రావిరాలలో ఉచితంగా చదువుకునేందుకు అవకాశం కల్పించారు. వారి ఆశలకు అనుగుణంగా మంచి మార్కులు తెచ్చుకుని ఉన్నతంగా సీటు సాధించాడు.

నిత్యావసర సరుకులు పంపిణీ

చందంపేట : మండలంలోని మర్పునూతల గ్రామంలో ఎల్‌కెఆర్ (లోకసాని కృష్ణారెడ్డి ఫౌండేషన్) ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం పలువురికి నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు, పేద విద్యార్థులకు తమ వంతుగా తోడుగా ఉంటామని అన్నారు. ముమ్ముందు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాల కార్యక్రమాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లోకసాని నవీన్‌రెడ్డి, గ్రామస్తులు రాములు, అశోక్, శ్రీశైలం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో ప్రాధాన్యం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న హీరేకార్ రమేశ్‌జీ

నాగార్జునసాగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ప్రాధాన్యతనివ్వాలని ఉద్యమనాయకులు నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ హీరాకార్ రమేశ్‌జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు నందికొండ హిల్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ప్రతి ఉద్యమకారుడికి 250గజాల ఇంటిస్థలాన్ని ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కేసులతో సంబంధం లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని ముఖ్యమంత్రి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, జానకిరెడ్డి, సిరికొండ మధు, వెంకోజీ, సుధీర్, శివనాగులు,షేక్‌చాంద్ పాషా, సత్యనారాయణ(ఉక్కు)విజయ్, శ్యాం, కందగట్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి : ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొండమల్లేపల్లి మండల టియూడబ్ల్యూజే(ఐజేయూ) సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా నాయకత్వం తీర్మాణం చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, గిరిధర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, ఎం.శ్రీనివాసరెడ్డి, సయ్యద్‌పాషా, గుమ్మడవెల్లి జనార్ధన్, యాదగిరిగౌడ్, కార్తీక్ ఉన్నారు.

బసవేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



మిర్యాలగూడ టౌన్: ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మండలం లావూడితండాలోని లింగ బసవేశ్వరస్వామి, ఆంజనేయస్వామి వార్ల ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్‌రెడ్డిలతో పాటు ఆలయ కమిటీ నిర్వహాకులు తదితరులున్నారు.



మిర్యాలగూడ : విద్యార్థులకు టీషర్ట్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

క్రీడలతో శారీరక దారుఢ్యం

మిర్యాలగూడ : క్రీడలతో శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన హ్యాండ్ బాల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చదువుతోపాటు క్రీడారంగంలో కూడా మంచి గుర్తింపు సాధించవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేసి శిక్షణ ఇచ్చిన కోచ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలపై విచారణ చేపట్టాలి

నల్లగొండ టౌన్ : నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్టెల లింగస్వామి, భిక్షపతి, కార్తిక్, రాము పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



దేవరకొండలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు ఆదివారం సాయంత్రం పట్టణంలోని బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి సురేష్, వస్కుల సుధాకర్, నేతాళ్ల వెంకటేష్, నేనావత్ మల్లేష్, నారోజు పద్మ, గుండాల అంజయ్య, రెడ్డి శంకర్, పులిజాల ఆదిత్య, చండీశ్వర్ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

త్రిపురారం : మండల కేంద్రంలో విద్యానగర్ కాలనీలో త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–1999వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను తలచుకోని సంతోషంగా గడిపారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, సుబ్బారెడ్డి, ఖాజామోహినుద్దీన్, రామచంద్రయ్య, బూపాల్ రెడ్డి, శబూరద, లక్ష్మీకాంతం, గయాసోద్దీన్, నర్సిరెడ్డి పూర్వ విద్యార్థులు కాశీనాథ్, వెంకన్న, సైదులు, మల్లేష్, దత్తాత్రేయ, హరిత, నాగలక్ష్మీ, జానకమ్మ, నాగరాణి, నాగమణి, ఇందిర తధితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ టీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ : ఎస్టీయూ టీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నల్లగొండలోని ఎస్టీయూ భవనలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు జి.విజయప్రసాద్ జెండా ఎగురవేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొనకంచి వీరరాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయడంలో ఎస్టీయూ ముందుంటుందన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎం.రమేష్, పోలగోని వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, పర్వతాలు, శంకరయ్య, లాలు, శివలింగయ్య, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



వైద్యులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్ : నల్లగొండలోని పెరుమాళ్ల హాస్పిటల్‌లో రెండు రోజులుగా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. హైదరాబాద్‌కు వెళ్లి పరీక్షలు చేయించుకోవడానికి స్థోమత లేని పేదవారికి ఈ ఉచిత వైద్యశిబిరం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రేపాల మదన్‌మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగస్వాములైన వారికి సన్మానం చేసి, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా వైస్ డిస్ట్రిక్ గవర్నర్ 2 కేవీ ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ అధ్యక్షుడు ఎల్వీ కుమార్, అశోక్‌రెడ్డి, సతీష్ కుమార్ కోడె, డాక్టర్ పుల్లారావు, పిచ్చయ్య, శంకర్ రెడ్డి, సత్యనారాయణ, లింగయ్య, సరళ, సరిత, అన్సారి, ఎల్వీ యాదవ్, పద్మాకర్, పాల్గొన్నారు.

చెరువు కాలువ పునరుద్ధరణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ

మాడుగులపల్లి : మండలంలోని చెరువుపల్లి గ్రామ చెరువు కాలువ పునరుద్ధరణ పనులను ఆదివారం తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. వర్షాలు కురిస్తే ఎగువ నుంచి వచ్చే వరద చెరువులోకి చేరేలా కాలువ పూడికతీత పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు రూ.13 లక్షలు సొంతంగా వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. చెరువుపల్లి రైతులకు ఇబ్బంది లేకుండా ఏటా సొంత నిధులు వెచ్చించి కాలువ పనులు చేయిస్తున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలత, తాజామాజీ సర్పంచ్ సైదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే సైదిరెడ్డి, సాగర్, ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.